

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

# వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా   సంపుటి : 11  సంచిక : 204  శనివారం  25 జూలై 2026  పేజీలు 8  వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## డీఆర్‌డీఓ మరో ఘనత

- ‘కుశ’ క్షిపణి ప్రయోగం విజయవంతం
- విజయవంతంగా ‘కుశ’ క్షిపణి తొలి ప్రయోగం
- ఒడిశా తీరంలో పరీక్ష నిర్వహించిన డీఆర్‌డీఓ
- సుదూర గగనతల లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం
- రక్షణ రంగంలో ఇదొక మైలురాయి అన్న రాజ్‌నాథ్ సింగ్
- విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని వెల్లడి



## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..
- ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు
- కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ
- దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా
- తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ






### ప్రపంచ అనిశ్చితుల మధ్యా భారత్ బలంగా ముందుకు సాగుతోంది

- వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్న ఆర్‌బీఐ
- జూన్ వరకు ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగినట్లు వెల్లడి

## సర్ పేరుతో కేంద్రంలోని

# బీజేపీ కుట్ర



- గ్రామాల్లో దళితులు, గిరిజనుల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నం
- ఓటు పోతే సంక్షేమ పథకాలకు కూడా ఇబ్బందులు
- ఎస్ఐఆర్‌కు ఆద్యుడు కేసీఆరే.. మీడియాతో సీఎం చిట్‌చాట్
- జన్వాడ ఫామ్‌హౌస్ ఏ రాజుది?
- ఏ రాజుకు గ్లోబరీనా సంస్థతో సంబంధం?
- నీట్ పేపర్ లీకేజీకి స్ఫూర్తి ‘కో ఎంప్ట్’గా పేరు మార్చుకున్న నాటి గ్లోబరీనా సంస్థ

**హైదరాబాద్**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-సర్) పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ‘సర్’ పేరుకే ప్రక్షాళన అని, కాంగ్రెస్ ఓట్ల తొలగింపే టార్గెట్ అని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా దళితులు, గిరిజనుల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు కోల్పోతే సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేశ్‌కుమార్ నగరంలో - మిగతా3లో



## రైతులు వరి సాగుపై పునరాలోచించాలి

- తెలంగాణలో ఎల్-నినోపై మంత్రి కీలక ప్రకటన
- వచ్చే నెలల్లోనూ ఎల్-నినో ప్రభావం కొనసాగుతుంది..
- 23 జిల్లాల్లో లోటు వర్షపాతం.. బోరుబావుల కింద కూడా వరి సాగు చేయవద్దు
- విత్తనాలు, రుణాలు, డ్రిప్ పరికరాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశం
- ఎల్-నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



## సిలిండర్‌పై రూ.700కుపైగా సబ్సిడీ!

- పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై క్లారిటీ ఇవ్వని కేంద్రం
- అంతర్జాతీయ ధరలు పెరిగినా రూ.942కే గృహ ఎల్పీజీ సిలిండర్
- 14.2 కిలోల సిలిండర్‌పై జూన్‌లో రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ

## హిట్లర్ పుట్టిన ఇల్లు ఇకపై పోలీస్ స్టేషన్

- నియో-నాజీలకు యాత్రాస్థలంగా మారకుండా నిరోధించడమే లక్ష్యం
- 20 మిలియన్ యూరోల భారీ వ్యయంతో భవనం పునరుద్ధరణ
- ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందనలు, హక్కుల సంఘాల విమర్శలు
- చరిత్రను మరుగునపరిచే ప్రయత్నమంటూ పలువురి ఆరోపణ




## బీజేపీ పతనానికి

# నాంది



- గ్లోబ్ ఏరినా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ
- సీఎం రేవంత్‌రెడ్డికి లీగల్ నోటీసు పంపిన కేటీఆర్
- క్షమాపణ చెప్పాలని లేదంటే రుజువు చేయాలని డిమాండ్?
- రేవంత్‌రెడ్డికి పరువు నష్టం కేసు లీగల్ నోటీసు పంపిన కేటీఆర్
- ఆధారాలు లేకుండా మాట్లాడారని సీఎంపై పరువునష్టం పిటిషన్

**హైదరాబాద్**

గ్లోబరీనా తన బినామీ సంస్థ అంటూ వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లీగల్ నోటీసులు పంపినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. రేవంత్ రెడ్డి సమాధానం ఇవ్వకపోతే న్యాయపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. గ్లోబరీనా సంస్థపై తనపై సీబీఐ, సీఐడీ, ఎఫ్?బీఐతో విచారణ చేయిస్తే తాను సంపూర్ణంగా సహకరిస్తానని సంస్థ తనదేనని నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. లేదంటే సీఎంకు తనకు లైడిటెక్టర్ కూడా సిద్ధమేనన్నారు. ఒకవేళ సంస్థ తనదే అయితే మరి రేవంత్ సర్కారు గ్లోబరీనాతో ఎందుకు ఒప్పందం చేసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. - మిగతా3లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదన్న సీజేపీ
- తదుపరి చర్చలు నిరసన స్థలమైన జంతర్ మంతర్‌లోనే జరగాలని డిమాండ్
- కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చలు సమయం వృథా చేశాయని ఆరోపణ
- సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించాలని సీజేపీ విజ్ఞప్తి
- ప్రధాన్ అసమర్థత వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయని విమర్శలు

## అంబాసిడర్ కార్‌లా మారొద్దు



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి అడుగుపెట్టాలి
- బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు
- ఓబీ, బొగ్గు కలవకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలి
- ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**ఖమ్మం**

మార్పులకు అనుగుణంగా అప్‌డేట్ కాని అంబాసిడర్ కారు కనుమరుగయ్యిందని సింగరేణి అలా కాకూడదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి జేవీఆర్ ఓసీ-2 గనుల పరిశీలన సందర్భంగా బొగ్గు నాణ్యతపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి అడుగుపెట్టాలని సూచించారు. బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఓబీ, బొగ్గు కలవకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణతో పాటు ఖనిజ బ్లాకుల వేలాల్లో పోటీ పడాలని సూచించారు. ప్రైవేట్ సంస్థలు, దిగుమతి బొగ్గు పోటీని ఎదుర్కోవాలంటే తక్కువ వ్యయంతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త కోల్ బ్లాకుల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

# నియోజకవర్గంలో ప్రజలకు ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడండి

## గ్రామాల్లో తాగునీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## వర్షాభావ పరిస్థితుల్లో నీటి సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోండి:

## పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




నల్లమాడ, కదిలించే వార్త, జులై 24 :



పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. నల్లమాడలో నియోజకవర్గంలోని తాగునీటి సమస్యల పై ఆర్‌డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా) అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సత్యసాయి గ్రామీణ త్రాగునీటి సరఫరా ద్వారా ప్రజలకు నీటి సరఫరా చర్యలు తీసుకోవాలని కోరారు. బుక్కపట్నం మండలం గరుగు తండా వద్ద ముదిగుబ్బ మండలం మలకవేముల సత్యసాయి పైప్లైన్ ఆగిపోవడం వల్ల చాలా గ్రామాలకు నీరు అందడం లేదని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, మరియు సత్య సాయి త్రాగునీటి విభాగం జిల్లా ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీలో నీటి సమస్య ఉందని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా ఓడి చెరువు మండలంలోని టీకుంట్లపల్లి బసప్ప గారి పల్లి లింగాలవారిపల్లి అచ్చమీయ గారి పల్లి తదితర గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఉందని అక్కడ నీటి సమస్య లేకుండా తక్షణం పరిష్కారం చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.కొన్ని చోట్ల త్రాగునీటి సమస్య రాకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సూచించారు.చెడిపోయిన పైప్‌లైన్ల మరమ్మతులు, మోటార్ల నిర్వహణ, బోరువెల్ పనితీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా వంటి అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు అంతరాయం లేకుండా తాగునీరు అందించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని చెప్పారు.ప్రజల నుంచి తాగునీటి సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఈ ఈ మురళి , డీఈ గంగాధర్ , ఆయా మండలాల ఆర్ డబ్ల్యూ అధికారులు జమీర్ భాష దీపిక అనిల్ కుమార్ ఓబులేసు విద్యుత్ అధికారి గౌరీ శంకర్ ,మండల కన్వీనర్ శంకర్ ,సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరించడం లేదు. జి. కృష్ణ కుమారి, జిల్లా రిజిస్ట్రార్, పుట్టపర్తి.



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 24: G.O.M.S. No. 396 ద్వారా రిజిస్ట్రేషన్ శాఖను గానీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను గానీ ప్రైవేటీక రించడం లేదు.సాంకేతిక పరిజ్ఞా నంతో, సమయపాలనతో పారద ర్శక సేవలు అందించేందుకే 'రిజి స్టేషన్ సేవా కేంద్రాల' ఏర్పాటు. పూర్తి అధికారాలు ప్రభుత్వానికే, చట్టబద్ధ అధికారాలు, పత్రాల పరిశీలన, నమోదు మరియు రికార్డుల నిర్వహణ సబ్ రిజిస్ట్రార్ల ఆధీనంలోనే కొనసాగుతాయి.ప్రజల ఆస్తి వివరాలు లేదా ప్రభుత్వ డేటా ఏ ప్రైవేట్ సంస్థకూ బదిలీ కాదు. డేటా భద్రతపై ఆందోళనలు నిరాధారమైనవి. డాక్యుమెంట్ రైటర్ల 'పెన్ డౌన్' ఉన్నప్పటికీ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయి.అపోహలు నమ్మకుండా, సేవలు మరియు వివరాల కోసం నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించగలరు.అపోహలు నమ్మకుండా సేవలు మరియు వివరాల కోసం పుట్టపర్తి సత్యసాయి జిల్లా పరిధిలోని 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను (బుక్కపట్నం, చిలమత్తూరు, సి.కె.పల్లి, ధర్మవరం, కదిరి, హిందూపురం, పెనుకొండ, మడకశిర, తనకల్లు) నేరుగా సంప్రదించగలరు.

# ప్రభుత్వ విద్య బలోపేతమే నారా లోకేష్ ధ్యేయం పోతుల లక్ష్మీ నరసింహులు ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్.

అనంతపురం, కదిలించే వార్త, జులై 24 :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ధ్యేయంగా పెట్టుకుని, సంస్కరణలు తీసుకురావడం అభినందనీయమని ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక పాత ఊరు ప్రభుత్వ హైస్కూల్ నంబర్ 2 స్కూల్ నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ బడులలో విద్యను కొనసాగించే విద్యార్థిని,విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ కనబరచడం జరుగుతున్నదని అన్నారు. దానికి నిదర్శనమే ఈ మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ అని తెలిపారు. జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అక్షరాస్యత పెంచేందుకు కృషి చేయడం జరుగుతున్నదని కొనియాడారు. ప్రభుత్వ బడులలో పదవ తరగతి అత్యంత ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థుల మార్కులతో వారి ఫోటోలతో దినపత్రికలలో మొదటి పేజీ ప్రకటన చేయడం చరిత్రలో మొదటిసారి అని తెలిపారు.ఉపాధ్యాయులను విదేశాలకు పంపి అక్కడి విద్యా బోధన,నైపుణ్యం తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం నారా లోకేష్ గారికే సాధ్యం అని కొనియాడారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న తల్లిదండ్రుల వద్ద కాళ్లకు నమస్కారం పెట్టి ఆశీర్వాదంతో తల్లిదండ్రులతో గౌరవం పెంపొందించేందుకు ఈ చక్కటి కార్యక్రమం అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఆటల పోటీలలో పాల్గొని బహుమతులను అందుకోవడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ బడులకు హాజరు అయ్యారా లేదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వం లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు అలాగే పిల్లల చదువులు ఏ విధంగా ఉన్నాయి వారి యొక్క విద్యా బోధన,క్రమశిక్షణ లాంటి వాటిపై ఆరా తీయడానికి ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అధికారుల సమన్వయంతో ఆసుపత్రి అభివృద్ధి సాధ్యం

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ హెచ్చరిక.

## మెరుగైన వైద్య సేవలు అందించండి - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, జూలై 24:

అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం ఈరోజు స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 3వ అంతస్తులోని సెమినార్ హాల్ నందు జిల్లా కలెక్టర్ మరియు హెచ్.డి.ఎస్ చైర్మన్ శ్రీ ఓ.ఆనంద్, ఐ.ఏ.ఎస్., అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కమిటీ ఉపాధ్యక్షులు, అనంతపురం అర్బన్ శాసనసభ్యులు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.డి.మల్లేశ్వరి గత సమావేశం తీర్మానాల అమలు ప్రగతి, కావాల్సిన కొత్త సౌకర్యాల ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...గత సమావేశం తీర్మానాల అమలు అంశాలవారిగా సమీక్షించారు, ఆసుపత్రి భద్రతపై సెక్యూరిటీ ఏజెన్సీ ఒప్పందం మేరకు సిబ్బంది పెంచకపోతే బ్లాక్ లిస్ట్ చేయాల్సి ఉంటుందని, భద్రతా చర్యలపై నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలు వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆసుపత్రి సేవలకు ఆటంకం కలిగించే వ్యక్తులు ఆసుపత్రి వ్యవస్థపై నమ్మకం తగ్గించే వార్తలపై కఠినంగా పనిచేయాలన్నారు. ఆస్పత్రిలో సందర్శించే వ్యక్తుల వివరాలను రిజిస్టర్లు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో అంకితభావంతో సేవలందించాలని సూచించారు.

గత సమావేశంలో తీర్మానిం చిన పనులు పెండింగ్ ఉందని గ్రహించిన జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నియామకాల అనుమతులు ఆలస్యం అవడాన్ని గమనించి తన ద్వారా ఫైల్ రన్ చేయాలన్నారు, ఆసుపత్రి క్యాంటీన్ అనుమతి వారంలో పూర్తిచేయాలన్నారు, వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ నిర్వహణ నెలవారీ చెల్లింపుతో మొదలుపెట్టాలన్నారు. అభివృద్ధి అజెండా తయారీలో విభాగాధికారుల మధ్య సమన్వయం లేకపోవడం తీర్మానాల అమలులో అలసత్వం కనపడుతున్నదని విచక్షణతో సమన్వయంతో పనిచేయాలన్నారు.

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు పటిష్టంగా తీసుకోవాలని,

ఆసుపత్రి పరిసరాలు, వార్డులలో పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని, తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ముఖ్యంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వెంటనే త్రాగునీటి సరఫరా అయ్యేవిధంగా పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు.



హెచ్.డి.ఎస్ నిధులను ఆసుపత్రికి అవసరమైన ఆధునిక పరికరాల కొనుగోలు కొత్త తీర్మానాలపై చేసిన పాత తీర్మానాలను పూర్తీ చేయాలని, కొత్త అంశాలు ఏవైనా ఉంటే హెచ్ ఓ డి లతో సంబంధిత విభాగాధిపతులతో సమావేశం నిర్వహించి మినిట్స్ రికార్డు చేసి కమిటీ లో పెట్టాలని, నెల తరువాత మరోసారి సమావేశం నిర్వహించాలని అప్పటికి పూర్తి చేయాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ పై పిర్యాదులు ఉన్నాయి. సెగ్రిగేషన్ వార్డులో జరిగేలా చేయండి నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఆసుపత్రి సామాన్య వ్యర్థాలను డంపర్ బిన్ లు పెట్టి రోజువారీ కలెక్ట్ చేయాలని కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఒక మాసం తర్వాత తిరిగి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించబడుతున్న నేపథ్యంలో పెండింగ్లో ఉన్న పనుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గత సమావేశంలో తీర్మానించిన పనులకు సంబంధించి అమల్లో భాగంగా నిర్లక్ష్యం తగదని సొంత నిర్ణయాలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ విషయమై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వారికి ప్రత్యేక లేఖ వ్రాసి ఫిర్యాదు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ...?

ఆసుపత్రికి రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతోందని, దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు, ఆసుపత్రి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి గత ఆరు నెలలుగా ఎలాంటి ప్రగతి లేదన్న అంశంపై అసంతృప్తి వ్యక్తం పరిచారు. అలాగే వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే సహించలేదు అన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా. మల్లేశ్వరి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ విజయ డా .విజయశ్రీ, అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జున రెడ్డి, ఆర్.ఎం.ఓ డా.హేమలత, సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బెన్ డిక్ట్,డి.ఎం.హెచ్.ఓ కట్టా వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్ డా.నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్ రావు, ఈ.ఈ రామ్ మోహన్, హెచ్.డి.ఎస్ కమిటీ సభ్యులు, ఆర్.డి.టి విశాలా ఫెర్రర్, ఓ.రత్నమయ్య, మిద్దెల నరసింహులు, కొప్పుల వెంకటరమణయ్య, ఆసుపత్రి ఏ.డి రమణ వైద్య కళాశాల ఏ.డి సాయి గ్రేసీ వివిధ విభాగాధిపతులు, వైద్యులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన శుక్రవారం శ్రీ చౌడేశ్వరి దేవిఅమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం శాకంబరి అలంకారం



అనంతపురం, కదిలించే వార్త, జులై 24 : సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగనున్న ఒడిబియ్యం, శాకంభారీఅలంకారం ఫస్ట్ రోడ్ లోని దేవాంగ భవన్ శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయంలో కార్యక్రమంఅమ్మ వారికి 19వారం ఘనంగా జరిగింది.దాదాపు 108 కేజీల వివిధ రకాల కూరగాయలు ఆకూరలతో అమ్మవారిని శాకంబరీ అలంకారంలో పూజలు నిర్వహించారుపెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం ఆషాఢ మాసంలో రెండవ శుక్ర పురస్కరించుకొని శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి శాకంబరి అలంకారం చేసిఒడి బియ్యం,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు.ఆషాడ మాసంలో కేవలం అమ్మవారి మాత్రమే ఒడిబియ్యం కార్యక్రమం ఉంటుంది మహిళలకు ఉండదు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు



జయశంకర్ ,చిదంబరం, కరియప్ప స్వామి కార్యక్రమాన్ని శాస్తోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి, అవోపా మహిళా ప్రెసిడెంట్ గూడూరు అనురాధ , దేవాంగ సంఘం కమిటీ సభ్యులుసాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,నరేష్, శ్రేయ భువన,శ్యామల. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో షూర్ ఇంటర్నేషనల్ ఎల్ఎల్‌సీ (SHNOOR International LLC) ఆన్-క్యాంపస్ ఉద్యోగ నియామకాలు విజయవంతం

## రూ.6 లక్షల వార్షిక వేతనంతో 5 మంది పీవీకేకే విద్యార్థులకు ఉద్యోగాలు

అనంతపురం, విద్య, కదిలించే వార్త, జులై 24 :

పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురంలో ఈ రోజు నిర్వహించిన షూర్ ఇంటర్నేషనల్ ఎల్ఎల్‌సీ (SHNOOR International LLC) ఆన్-క్యాంపస్ (On-Campus) ఉద్యోగ నియామక కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఈ నియామక ప్రక్రియలో కళాశాలకు చెందిన 5 మంది విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ఉద్యోగాలకు ఎంపికై కళాశాలకు మరో గర్వకారణంగా నిలిచారు.ఈ ఉద్యోగ నియామక కార్యక్రమాన్ని 2026 ఉత్తీర్ణులైన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాల విద్యార్థులు మరియు ఎంసీఏ విద్యార్థుల కోసం నిర్వహించారు.ఎంపికైన అభ్యర్థులకు వార్షికంగా రూ.6 లక్షల వేతనం అందించనున్నారు.ఎంపికైన విద్యార్థులు క్రింది ఉద్యోగ హోదాల్లో సేవలందించనున్నారు.

జనరేటివ్ ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శిక్షణార్థి (Software Engineer Trainee -- Gen AI)

ఎస్ఏపీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శిక్షణార్థి (Software Engineer Trainee -- SAP)

అప్లికేషన్ డెవలప్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శిక్షణార్థి (Software Engineer Trainee -- Application Development)

సేల్స్‌ఫోర్స్ డెవలపర్ శిక్షణార్థి (Software Engineer Trainee -- Salesforce Developer)

నియామక ప్రక్రియను మూడు దశల్లో నిర్వహించారు.

ఆన్‌లైన్ అంచనా పరీక్ష (Online Assessmeñt)

సాంకేతిక ఇంటర్వ్యూ (Technical Interview)

మానవ వనరుల ఇంటర్వ్యూ (HR Interview)

ఈ నియామక కార్యక్రమానికి సంస్థ మానవ వనరుల విభాగం మేనేజర్ (ఎ= మీఖఋస్రవతీ) వివేక్ పరమార్ (ఎఱజవఎ్ఖతీమీతీ) నాయకత్వం వహించి, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన దృక్పథాన్ని పరిశీలించి తుది ఎంపిక చేశారు.



షూర్ ఇంటర్నేషనల్ ఎల్ఎల్‌సీ (SHNOOR International LLC) అంతర్జాతీయ స్థాయిలో సమాచార సాంకేతికత (Information Technolog), సాఫ్ట్‌వేర్ అభివృద్ధి (ూశీట్ఖీవ ఱవజవశ్రీశీజూఎవత్), ఐటీ కన్సల్టింగ్ (IT Consulting), ఎస్ఏపీ అవుట్‌సోర్సింగ్ (ూూూ ూబంశీబతీఎఱఅస్త్ర), సురక్షిత డిజిటల్ పరీక్షా వేదికలు వంటి సేవలను అందిస్తున్న ప్రముఖ సంస్థ. అలాగే అంతర్జాతీయ వాణిజ్య రంగంలో భారత్ (×అఎఱ), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ , ఒమాన్ , బహ్రెయిన్ (Bahrain), ఖతార్ ), మలేషియా (Malaysia) దేశాల మధ్య దిగుమతి–ఎగుమతులు, లాజిస్టిక్స్ (Logistics), గ్లోబల్ ట్రేడ్ సేవలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం వల్లే జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో వరుసగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న ప్రత్యేక శిక్షణ, ఆధునిక ప్రయోగశాలలు, నిరంతర ప్లేస్‌మెంట్ శిక్షణ ఫలితంగానే విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఎంపికవుతున్నారని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, కోడింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవడం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.ప్లేస్‌మెంట్స్ డీన్ (ూశ్రీఖఎవఎవత్ం ఱఖఅ) డాక్టర్ భాను కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అందిస్తున్న ఆప్టిట్యూడ్ శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు, సాంకేతిక శిక్షణా కార్యక్రమాల వల్ల ప్రముఖ కంపెనీలు వరుసగా కళాశాలలో ఆన్–క్యాంపస్ నియామకాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో,సాయి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు





పులివెందుల కదిలించే వార్త జులై 24

పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఆత్మీయుడు, సాయి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.లి ఈ కార్యక్రమానికి పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీ బీటెక్ రవి , పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి ,తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి హాజరై కేక్ కట్ చేసి సాయి కృష్ణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.లిఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం పార్టీ నాయకులు, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ,కడపజిల్లా తెలుగు యువత కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి , కార్యకర్తలు, అభిమానులు సాయి కేక్ కట్ చేసి కృష్ణారెడ్డి గారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి విశిష్టత- నేడు మహా విష్ణువుకు విశేష పూజలు

**- శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన తొలి ఏకాదశి**

**- నేడు తొలి ఏకాదశి విశేష పూజలు**



పులివెందుల కదిలించే వార్త జులై 24

తొలి ఏకాదశికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన ఏకాదశి రోజున శ్రీమన్నారయణుడిని స్మరిస్తే ఎంతో పుణ్యమని భావిస్తారు. హిందూ సంప్రదాయంలో సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే.. తొలి ఏకాదశి అనేది హిందువులకు అత్యంత విశిష్టమైన పండుగ. దీనికి శయన ఏకాదశి లేదా దేవశయని ఏకాదశి అని కూడా పేర్లు ఉన్నాయి. తెలుగు సంవత్సరంలో పండుగలకు ఇది నాంది పలుకుతుంది. ఈ తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువును పూజిస్తే.. కోరిన కోర్కెలన్నీ నెరవేరుతాయి, ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై యోగనిద్రలోకి వెళ్తాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ నిద్రాకాలం 4 నెలల పాటు ఉంటుంది. కార్తీక శుద్ధ ఏకాదశి (ఉత్థాన ఏకాదశి లేదా ప్రభోదిని ఏకాదశి) నాడు ఆయన తిరిగి మేల్కొంటారు. ఈ 4 నెలల కాలాన్ని చాతుర్మాస్యం అని అంటారు. ఈ సమయంలో వివాహాలు, ఉపనయనాలు వంటి శుభకార్యాలు ఎక్కువగా జరపరు. ఆధ్యాత్మికతకు, పూజలు, వ్రతాలకు, దానధర్మాలకు ఈ కాలం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. అలాగే శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లడంతో సృష్టి, స్థితి, లయ కారకత్వాలు పరమశివుడికి, ఇతర దేవతలకు అప్పగించబడతాయని కూడా నమ్ముతారు.తొలి ఏకాదశి రోజు నుంచే చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభం అవుతుంది. ఈ వ్రతాన్ని ఆచరించే సాధువులు, సన్యాసులు, గృహస్థులు ఈ నాలుగు నెలల పాటు కొన్ని నియమాలను పాటిస్తారు. ఇందులో భాగంగా ఒకే చోట నివసించడం, కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోకపోవడం, ఆధ్యాత్మిక చింతనలో గడపడం వంటివి ఉంటాయి. వర్షాకాలం ప్రారంభంలో వచ్చే ఈ వ్రతం శారీరక, మానసిక శుద్ధికి, ఆధ్యాత్మిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుంది,తొలి ఏకాదశి రోజున ఉపవాసం ఉండి, విష్ణుమూర్తిని పూజించడం వల్ల సకల పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశులలో (ప్రతి నెలలో 2 ఏకాదశులు వస్తాయి) తొలి ఏకాదశికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఈ ఒక్క ఏకాదశి రోజున దీక్ష చేస్తే కోటి పుణ్యాలు లభిస్తాయని పండితులు చెబుతారు.

# విద్యార్థుల పురోగతికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అవసరం

**- ఎంపీపీ వీరనారాయణరెడ్డి**

**- బ్రహ్మంగారిమఠం పాఠశాలల్లో ఘనంగా 'పేరెంట్స్- టీచర్స్' సమావేశాలు**

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 24

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) వీరనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బ్రహ్మంగారిమఠం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం'తో పాటు, తోట్లపల్లె గ్రామంలోని మహా గురుకులంలో ఏర్పాటు చేసిన 'మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0' కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకోవడంలో పాఠశాలతో పాటు కుటుంబ పాత్ర కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వై. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**విద్యా ప్రగతిపై విస్తృత చర్చ:**

జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరెడ్డిలతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమబద్ధమైన హాజరుపై చర్చించారు. అలాగే తోట్లపల్లె మహా గురుకులంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరుడు, పాఠశాల కమిటీ చైర్మన్ ఎర్రంపల్లె మరియమ్మ, వైస్ ప్రెసిడెంట్ బాలు ఆధ్వర్యంలో విద్యార్థుల పురోగతిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలల పురోగతికి, వసతుల మెరుగుదలకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా తల్లిదండ్రులు-అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**- జిల్లా స్థాయిలో ప్రథమ,తృతీయ ర్యాంకులు సాధించిన వై.ఎస్.వి.ఆర్.ఎమ్ కళాశాల**

**- తల్లిదండ్రులకు పాదాభివందనం చేసిన విద్యార్థినులు**







పులివెందుల కదిలించే వార్త జూలై 24పులివెందులలోని శ్రీ వై.ఎస్.వి.ఆర్.ఎమ్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.?కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థినులు తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. అనంతరం తల్లిదండ్రులను వారి పిల్లల తరగతి గదుల్లో కూర్చోబెట్టి, అధ్యాపకులు వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థినుల విద్యా ప్రగతిని వివరించడంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,పోటీ పరీక్షల మెటీరియల్స్ మరియు సబ్జెక్ట్ మెటీరియల్స్‌ను ప్రదర్శించి చూపించారు.?సమావేశంలో భాగంగా తల్లిదండ్రుల కోసం పలు వినోదాత్మక పోటీలను నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేశారు.?అనంతరం ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం ఫలితాలలో కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం,ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు తృతీయ స్థానం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఈ సందర్భంగా అభినందించారు.?కళాశాలలో అందుబాటులో ఉన్న వసతులు,మౌలిక సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.?కార్యక్రమంలో భాగంలో విద్యార్థినులు తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి (పాదాభివందనం) ఆశీస్సులు తీసుకున్నారు.పెద్దలందరూ పిల్లలకు విలువైన సందేశాన్ని అందించారు.సమావేశం అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థినులు, ఉపా ధ్యాయులు అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిత, నాగేంద్రమ్మ,సుధాకర్ రెడ్డి, రామసుబ్బయ్య,త్రివేణి, చంద్రమౌళి, విజయభారతి, రామచంద్రారెడ్డి, జయశ్రీ, సత్యవతి,సుమిత్ర, బాలదేవగిరి,రామయ్య, సునీత,రమాదేవి మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వర్షం కోసం విరాట పర్వ పఠనం

**- పెద్దమ్మ దేవతలకు 108 బిందెల తో జలాభిషేకం**



సింహాద్రి పురం కదిలించే వార్త జులై 24

సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శుక్ర వారంభక్తులు ఉపవాస దీక్షలతో వర్షంకోసం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వర్షం సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలనిగ్రామం లో సుఖ శాంతులతోఆయురారోగ్యాలతో ఉండాలనికోరుతూ భక్తిశ్రద్ధలతో విరాట పర్వ పఠనం వేకువ జామునుంచి మధ్యాహ్నం వరకు చేపట్టారు. వేగవపల్లి గంగిరెడ్డిపఠనం చే యాగ పాతపల్లి పురుషోత్తమరెడ్డి వ్యాఖ్యానంచేసారు . అనంతరం గ్రామ పెద్దమ్మ దేవతలకు 108 బిందెలతో మహిళాబక్తులుతదితరులు జలాభిషేకంచేసారు. గ్రామం లోని సకలదేవతలకు కాయకర్పురం సమర్పించి భక్తిని చాటు కున్నారు . పానుకా పాంధారంతీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మూలి జాయారామి రెడ్డి. సాంబా శివారెడ్డిఓబుల్ రెడ్డి భాగవత పండితులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం




వేముల కదిలించే వార్త జులై 24

రాష్ట్రవ్యాప్తంగా నేడు ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి సోదరుడు, టీడీపీ సీనియర్ నాయకుడు పేర్ల శేషారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయంగా మాట్లాడుతూ, పిల్లల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అలాగే, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి రూ.1 లక్ష విరాళం

**- రిటైర్డ్ టీచర్ ఇమామ్ సాహెబ్**



పులివెందుల కదిలించే వార్త జులై 24

పులివెందుల కొత్త అర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి ఆగడురు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు (రిటైర్డ్ టీచర్) ఇమామ్ సాహెబ్ రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ సభ్యులకు లేదా నిర్వాహకులకు విరాళం నగదును అందజేశారు.మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఇమామ్ సాహెబ్ ఉదారతను,స్వామివారి పట్ల ఆయనకున్న భక్తిశ్రద్ధలను స్థానిక ప్రజలు మరియు ఆలయ నిర్వాహకులు విశేషంగా కొనియాడారు. సమాజంలో ఇటువంటి సత్కార్యాలు సోదరభావాన్ని, సామరస్యాన్ని పెంపొందిస్తాయని ఆలయ ప్రతినిధులు తెలిపారు. విరాళం అందించిన ఇమామ్ సాహెబ్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీ ఆంజనేయస్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,వారందరూఆయురారోగ్యాలతోసుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు ఆకాంక్షించారు.

## జై శ్రీ చౌడమ్మ తల్లి కరుణ చూపించమ్మా



పులివెందుల కదిలించే వార్త జులై 24 పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అమ్మవారికి ప్రీతికరమైన ఆషాఢ మాసము రెండవ శుక్రవారము పురస్కరించుకుని ఉదయ స్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృ తాభిషేకం, కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారిని దర్శించిన వారికి సకల నరఘోష తొలగి జన,ధన ఆకర్షణ శక్తి పెరుగుతుంది అని తెలిపారు.ప్రత్యేకించి ఆషాఢ మాసము రెండవ శుక్రవారము కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నపుడు శుక్రవారము లేదా పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము, ప్రతీ పౌర్ణమి రోజున సాయంత్రము ఆలయ ప్రాకారోత్సవము జరుగును. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయుట జరుగుతుందని తెలిపారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి..ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

## బూచుపల్లెలో 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమము

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**





తొండూరు కదిలించే వార్త జులై 24

తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూచుపల్లె గ్రామంలో శుక్రవారం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలో విస్తృతంగా ఇంటింటా ఫీవర్ (జ్వరం) సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. దోమల లార్వా, ప్యూపా దశల్లో ఉండగానే నిర్మూలించేందుకు ఆంటీ లార్వాల్ ఆపరేషన్ చేపట్టారు. నిల్వ ఉన్న నీటి గుంటలు, పాత్రలలో లార్వా వృద్ధి చెందకుండా అబేట్ మందును పిచికారీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై దోమకాటు వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులపై మరియు వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అనంతరం తొండూరు పి.హెచ్.సి లో నిర్వహిస్తున్న సెక్టార్ మీటింగ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ --- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు మరియు ఆరోగ్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారానే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చు. ప్రతీ శుక్రవారం ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని కోరారు. వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో విజయ, సూపర్ వైజర్ షీబారాణి, ఎం.ఎల్.హెచ్.పి / సీహెచ్‌వోలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి --

- భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం
- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి





పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ (వీవస్త్రుఖ్రావీ) 4.0 కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ ,మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి , సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా బీటెక్ రవి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, బోధన విధానంపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పి టి ఎమ్ వంటి కార్యక్రమాలు పాఠశాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య మరింత సత్సంబంధాలు పెంపొందించడానికి దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్ మోహన్ రెడ్డి, పుష్పానాథ్ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యర్రబల్లే సింగిల్ విండో అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, యోగానంద రెడ్డి ,జయారామి రెడ్డి ,బాబు రెడ్డి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- విద్యార్థుల భవిష్యత్తు కోసం మంత్రి లోకేష్ కృషి అభినందనీయం
- మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి





పులివెందుల రూరల్ కదిలించే వార్త జూలై 24

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయం, పరస్పర భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డితెలిపారు. శుక్రవారంపులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రాంరెడ్డి హాజరయ్యారు.ముందుగా ప్రధానోపాధ్యాయురాలు మేరీ వారికి పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావర ణంలో జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని,ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను నిరంతరం మెరుగుపరుస్తోందని అన్నారు. అలాగే కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే “తల్లికి వందనం” వంటి సంక్షేమ పథకాలతో పాటు విద్యా రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు అమలు అవుతున్నాయని,విద్యార్థుల బంగారు భవిష్యత్కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన తెలిపారు.మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్కు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో తల్లిదండ్రులు చదువుకున్న పాఠశాలల్లో పిల్లలు చదువుకోవడం చాలా గొప్ప విశేషం అన్నారు. సరస్వతి మన దగ్గర ఉంటే ధనలక్ష్మి కూడా తోడుగా వస్తుందన్నారు. విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని ఆయన తెలిపారు. చదువు అనేది ఒక వర్గానికి, ఒక మతానికి చెందినది కాదని కష్టపడి ఎవరు చదివితే వారే గొప్పవారు అవుతారన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి గొప్ప నాయకులు ఇతర దేశాలలో కూడా మంచి చదువులు చదివి వారి తెలివితేటలతో ఎంతో గొప్ప వారయ్యా రు అన్నారు. తల్లిదండ్రులు ఆడ, మగా అని తేడా లేకుండా ఇద్దరినీ ఒకే లాగా చూస్తూ ఇద్దరిని ఒకే విధంగా చదివించాలన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తల్లిదండ్రులకు, విద్యార్థిని, విద్యార్థులకు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరుతీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- ప్రభుత్వ విద్యా సంస్కరణలు, సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన



వేంపల్లె(కదిలించే వార్త) జూలై 24:

వేంపల్లె మండలంలోని బిడాలమిట్ట ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వేంపల్లి మండలం మైనార్టీ కన్వీనర్ తెలంగాణవల్లి ఆధ్వర్యం వహించగా, పాఠశాల చైర్మన్ షేక్ కమాల్ బి., వైస్ చైర్మన్ మహబూబ్ జాన్, ఉపాధ్యాయురాలు షేక్ హబీబున్నిసా తదితరులు పాల్గొన్నారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.సమావేశంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు వివరించారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, గుడ్డు, కూరలు, కలర్ రైస్ వంటి మెనూ అందిస్తున్నట్లు వివరించారు. సమావేశం సందర్భంగా తల్లిదండ్రులకు కూడా భోజనాన్ని ఏర్పాటు చేశారు.తల్లిదండ్రులు విద్యార్థులను నేరుగా ప్రశ్నించి, ప్రతిరోజూ ఇదే విధంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని తెలుసుకోగా, ప్రతిరోజూ సన్నబియ్యం అన్నం, పౌష్టికాహారం అందిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. తాగునీటి కోసం మినరల్ వాటర్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫారాలు, బూట్లు, బెల్టులు, పాఠశాల బ్యాగులు, పాఠ్యపుస్తకాలు అందించిందని తల్లిదండ్రులు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్కరణల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన పలువురు తల్లిదండ్రులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మెగా పేరెంట్స్--టీచర్స్ ఆత్మీయ సమావేశం

- విద్యార్థుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం -- రామమోహన్ రెడ్డి





వేంపల్లె (కదిలించే వార్త)జూలై 24:

వేంపల్లె లోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్--టీచర్స్ ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ బుజ్జి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా కుటుంబంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కానుక ద్వారా విద్యా సామగ్రి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారంతో కూడిన కొత్త మెనూను అమలు చేస్తోందన్నారు. అలాగే చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను షైనింగ్ స్టార్, రైజింగ్ స్టార్ పథకాల ద్వారా ప్రోత్సహిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోందని తెలిపారు.పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న డైనింగ్ హాల్, శుద్ధి చేసిన తాగునీటి సౌకర్యం, ఎలక్ట్రికల్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, క్రీడా మైదానంలో నీటి నిల్వ సమస్య, బాత్రూమ్‌ల అభివృద్ధి వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని, ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు అందించగలిగే అత్యంత విలువైన ఆస్తి విద్యేనని పేర్కొన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి, మంచి విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమా, ఉపాధ్యాయులు నాగసుబ్బారెడ్డి, గోపాల్ నాయక్, వెంకటమోహన్, లత, వాణి, పద్మజ, అరవింద్, వసంతకుమారి, మేరీ, అంజనమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు పర్యావరణానికి మెట్లు

- యుటిఎఫ్ పులివెందుల ప్రాంతీయ కన్వీనర్ కాయపాటి రామాంజనేయులు



సింహాద్రిపురం కదిలించే వార్త జూలై 24

మెగా పేరెంట్ టీచర్స్ డే పురస్కరించుకొని సింహాద్రిపురం మండలం బలపనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని యుటిఎఫ్ పులివెందుల ప్రాంతీయ కన్వీనర్ కాయపాటి రామాంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని మొక్కలు ప్రగతికి రథచక్రాలని, వాతావరణ సమతుల్యతను కాపాడి,స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించి మానవ మనుగడకు మూల స్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేసి వారితోనే పాఠశాల యందు మొక్కలు నాటించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మొక్కలను దత్తత ఇచ్చి, సంరక్షణ బాధ్యతలను చూసుకునే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడే వర్షాభావ పరిస్థితులను, ఎల్ నినో లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించ వచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరితాంధ్రప్రదేశ్ వైపుగా ఆంధ్రప్రదేశ్ ను నడపడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ , ఎస్ఎంసి చైర్మన్ శేఖర్ , వైస్ చైర్మన్ భవాని , పాఠశాల పిడి సివి రమణ రెడ్డి ఇతర బోధన బోధనేతర సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు, జాబితాలో సవరణలు
## స్వర్ణ సచివాలయంలో ఓటర్ల జాబితా పరిశీలన




సింహాద్రిపురం కదిలించే వార్త జులై 24: స్థానిక స్వర్ణ సచివాలయంలో బుధవారం ఓటర్ల వివరాల పరిశీలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సచివాలయ బిఎల్ఓ రాంబాబుతో కలిసి నాయకులు ఓటర్ల నమోదు, జాబితాలో సవరణలు మరియు ఇతర ముఖ్యమైన వివరాలపై సుదీర్ఘ సమీక్ష చేపట్టారు.?ఈ సందర్భంగా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కుమ్మెత లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని బిఎల్ఓను కోరారు.కొత్త ఓటర్ల నమోదు మరియు మార్పులు-చేర్పుల ప్రక్రియ వేగవంతంగా జరగాలని స్పష్టం చేశారు.?ఈ పరిశీలన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాలుపంచుకున్నారు.ఇందులో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కే.లక్ష్మీనారాయణ రెడ్డి, టిడిపి నాయకులు జగదీష్, వైసిపి నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విద్యార్థుల విద్యా ప్రగతి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా

- ఇది ప్రజా ప్రభుత్వం -ఇది మంచి ప్రభుత్వం. కార్యక్రమం





కర్నూల్ కదిలించే వార్త జూలై 24

కర్నూలు జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం,కోసిగి మండలం,కోసిగి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్లో మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.విద్యార్థుల విద్యా ప్రగతి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం అయ్యారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి, మెరుగైన పాఠశాల వాతావరణానికి సంబంధించిన కీలక అంశాలుపై చర్చించాము. కూటమి ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి అకుంఠత దీక్షతో పనిచేస్తుంది. విద్యార్థులను యోగక్షేమాలు తెలుసుకొని, చదువు పై శ్రద్ధ వహించాలి ని సూచింన ఎమ్మెల్సీ, భూమిరెడ్డి ఇది ప్రజా ప్రభుత్వం.ఇది మంచి ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎంఈఓ, లు , కోసిగి మండల కన్వీనర్ శ్రీ సురేష్ నాయుడు ,తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చదువుల్లో రాణించి కళాశాలకు పేరు తీసుకురావాలి

- మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ 4.0లో ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి పిలుపు




వేంపల్లె(కదిలించే వార్త)జూలై 24 :

ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు.శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అవసరమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తోందని, కళాశాలలో అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని కోరారు.అలాగే అధ్యాపకుల బోధనలను శ్రద్ధగా గ్రహించి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మహబూబ్ బాషా, టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎంహెచ్‌పీఎస్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా పీటీఎంలో పాల్గొన్న డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**- విద్యార్థి దశ స్వర్ణయుగం.. విద్యతో పాటు సంస్కారం, వ్యక్తిత్వ వికాసం అవసరం**




వేంపల్లె (కదిలించేవార్త)జూలై 24:

వేంపల్లె జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ (పీటీఎం) ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ మానవ జీవితంలో స్వర్ణయుగం వంటిదని, ఈ దశను సద్వినియోగం చేసుకున్నవారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.ప్రతి విద్యార్థికి పుస్తక జ్ఞానంతో పాటు లోకజ్ఞానం, సంస్కారవంతమైన విద్య, వ్యక్తిత్వ వికాసం, ఆత్మస్థైర్యం, సామాజిక స్పృహ పెంపొందాలని సూచించారు. పీటీఎం వంటి సమావేశాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు.నేటి పరిస్థితుల్లో విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగాంజనేయులు అధ్యక్షత వహించారు. టిడిపి నాయకులు మునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేజీబీవీ బాలికలకు యూసీఐఎల్ చేయూత

**- 280 మంది విద్యార్థినులకు యోగా మ్యాట్ల పంపిణీ**

**- సీఎస్ఆర్‌తో విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం.. పాఠశాలలకు అండగా ఉంటాం**

**- యూసీఐఎల్ అధికారులు**




వేములకదిలించే వార్త జూలై 24 :

విద్యార్థినుల్లో ఆరోగ్య చైతన్యం,యోగా పట్ల ఆసక్తి పెంపొందించే లక్ష్యంతో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) తుమ్మలపల్లె యూనిట్ ముందుకొచ్చింది.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో వేముల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో చదువుతున్న 280 మంది విద్యార్థినులకు యోగా మ్యాట్లను శుక్రవారం పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో యూసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రభాస్ రంజన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ డా.విజయ్ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్,ల్యాండ్ అక్విజిషన్ అధికారి, సీఎస్ఆర్ ఇన్‌చార్జి డా.బి.నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,యోగ భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన గొప్ప వరమని పేర్కొన్నారు.చిన్న వయస్సు నుంచే యోగా సాధన అలవాటు చేసుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యాభారంతో పాటు మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగి విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు.విద్యార్థినులు సౌకర్యవంతంగా, పరిశుభ్రమైన వాతావరణంలో యోగా సాధన చేసేందుకు యోగా మ్యాట్లు ఉపయోగపడతాయని, అందించిన మ్యాట్లను ప్రతి విద్యార్థిని నిత్య వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా విద్య,ఆరోగ్యం,మౌలిక వసతులు, సామాజికాభివృద్ధికి యూసీఐఎల్ నిరంతరం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.పాఠశాలల అవసరాలను గుర్తించి భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థినులు,వారి తల్లిదండ్రులు, యూసీ ఐఎల్ సీఎస్ఆర్ కోఆర్డినేటర్ బి.గంగిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూసీఐఎల్ అందించిన యోగా మ్యాట్లు విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణకు,యోగా సాధనకు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంటూ సంస్థకు కృతజ్ఞతలు తెలిపింది.

# పులివెందులలో 87.5% ఎస్ఐఆర్ పూర్తి

**- పులివెందుల నియోజకవర్గంలో 29,834 మంది ఓటర్లకు నోటీసులు**

**- అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా విడుదల**

**- ఆర్డీఓ చిన్నయ్య**



పులివెందుల అర్బన్ కదిలించే వార్త జులై 24:

పులివెందుల నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 87.5 శాతం పూర్తి అయ్యిందని రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ చిన్నయ్య తెలిపారు.శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య తహసిల్దార్,నజీర్ అహ్మద్ మున్సిపల్ కమిషనర్ తనూజ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిలు ప్రజా ప్రతినిధులతో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం వేగంగా పూర్తి అయిందని,నియోజకవర్గంలో మొత్తం 2,30,276 మంది ఓటర్లు ఉండగా,వీరిలో ఇప్పటికే 2,00,442 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని అధికారులు తెలిపారు.మిగిలిన పరిశీలనలో భాగంగా చనిపోయిన వారు,శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారు,ఇప్పటికే మరోచోట నమోదైన వారు,చిరునామాలో లేని వారు వంటి వివిధ కోవలకు చెందిన మొత్తం 29,834 మంది ఓటర్లకు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశామని తెలిపారు . నోటీసులు అందుకున్న వారు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన ఆధారాలతో నిర్ణీత గడువులోగా స్పందించాలని అధికారులు సూచించారు.ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాను 2026 జూలై 31న ప్రచురించనుండగా, అభ్యంతరాలు,క్లెయిమ్‌ల పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితాను 2026 అక్టోబర్ 3న విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.నోటీసులు ఇచ్చిన తేదీ నుండి 15 రోజులు గడువు ఉంటుందని తెలిపారు.ఈలోగా సంబంధిత ఓటర్లు తమ పత్రాలను సమర్పించినట్లయితే వారి ఓటును తిరిగి నమోదు చేస్తామని,లేనిపక్షంలో ఆ ఓట్లను తొలగిస్తామని స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరారు.ఓటర్లు ఎవరైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బిఎల్‌ఓ లు తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్

పులివెందుల కదిలించే వార్త జులై 24

పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లలను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, సమయపాలన, సామాజిక బాధ్యతలను కూడా అలవాటు చేయాలని సూచించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ చూపుతూ పాఠశాలతో సమన్వయం చేసుకుంటే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి, పేర్కొన్నారు.శుక్రవారం పులివెందుల అహోబిలాపురంలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ మేఘా పి టి ఎమ్ 4.0 కార్యక్రమంలో ఎమ్మెల్సీ, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ పాఠశాలతో మా కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉంది ఈ పాఠశాలలోనే ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి విద్యను అభ్యసించారు మా వివాహం కూడా ఇక్కడే జరిగింది అని తెలిపారు.అలాగే మన ప్రభుత్వం లో పిల్లలకు నాణ్యమైన విద్య పౌష్టికాహారం క్రీడలను ప్రోత్సహిస్తూ మంచి విలువలు, క్రమశిక్షణ అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ప్రతి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా అన్ని విధాలా తోడ్పాటు అందిస్తాం అని ప్రసంగించారు అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో. కొంత సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

**- విద్యార్థులపై దాడులను ఖండించిన సీపీఐ నాయకులు**





వేంపల్లె(కదిలించే వార్త)జూలై 24:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి. చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌కు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు.ఆందోళనకారులతో చర్చలు జరపాల్సిన ప్రభుత్వం పోలీసుల ద్వారా లాఠీచార్జీ చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి బ్రహ్మం, చాంద్ బాషా, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యార్థుల అభివృద్ధి సాధ్యం

**- రామిరెడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా మెగా పీటీఎం నిర్వహణ**




వేంపల్లె(కదిలించే వార్త)జూలై 24:

ప్రభుత్వ ఆదేశాల మేరకు వేంపల్లి మండలంలోని రామిరెడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిని తల్లిదండ్రులకు వివరించి, వారి సమగ్ర అభివృద్ధికి సంబంధించిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు యాప్‌ను తల్లిదండ్రులతో డౌన్‌లోడ్ చేయించి వినియోగ విధానాన్ని వివరించారు.తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులందరికీ మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి నాగసుధ, మండల విద్యాశాఖ అధికారి కె. స్టాలిన్ ఇసాక్, ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేయాలి

**- రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి బీజేపీ కిసాన్ మోర్చా విజ్ఞప్తి**



వేంపల్లె(కదిలించే వార్త)జూలై 24:

వేంపల్లె మండలంలోని ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్తో కలిసి నేలవరం తాండాలో రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, నేలవరం తాండా రైతులు 12, 13, 18 సార్లు బోర్లు వేసినా నీరు పడని దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో, సకాలంలో వర్షాలు లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ముచ్చుకోన చెరువుకు నీరు అందితే బక్కనగారిపల్లె, వెలమవారిపల్లె, చింతరాంపల్లె గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి, వేలాది ఎకరాల సాగుభూమికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు రంగారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## 215వ బూత్‌లో 79 ఓట్ల తొలగింపు

**- ప్రత్యేక పరిశీలనలో మరణాలు, వలసలు, జాడలేని ఓటర్ల గుర్తింపు**



వేంపల్లె(కదిలించే వార్త)జూలై 24:

వేంపల్లె పోలింగ్ బూత్ నంబర్ 215 పరిధిలో ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారు. బీఎల్‌ఓ భూమిరెడ్డి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో బూత్ పరిధిలో నమోదైన మొత్తం 726 మంది ఓటర్లలో 647 మంది వివరాలను ఆన్‌లైన్ ద్వారా విజయవంతంగా ధృవీకరించినట్లు వెల్లడించారు.మిగిలిన ఓటర్ల వివరాలను ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించిన అనంతరం నిబంధనల మేరకు మొత్తం 79 ఓట్లను జాబితా నుంచి తొలగించినట్లు బీఎల్‌ఓ తెలిపారు.పరిశీలనలో 9 మంది మరణించినట్లు, 48 మంది ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా నివాసం మార్చుకున్నట్లు, 12 మంది జాడ లేని వారిగా గుర్తించినట్లు, 10 మంది ఇతర కారణాలతో అనర్హులుగా తేలినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఎల్‌ఓ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా ప్రక్షాళన పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగించబడితే, సంబంధిత ఆధారాలతో తిరిగి దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బీఎల్‌ఓ మల్లికార్జున, టిడిపి బూత్ ఇంచార్జ్ ఈశ్వరయ్య, వైఎస్సార్సీపీ నాయకుడు మైకేల్, బూత్ కన్వీనర్లు, పార్టీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అధికారులు ఓటర్లందరూ తమ వివరాలను ఒకసారి పరిశీలించుకుని అవసరమైతే సవరణలు చేసుకోవాలని సూచించారు.

# నీట్ పేపర్ లీక్ ఘటనపై పారదర్శకంగా, వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలి.

**- నీట్ పేపర్ లీక్‌పై నిరసన-**

**- విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ దారుణం**

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త జులై 24

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో న్యాయం కోరుతూ దేశ వ్యాప్తంగా మరియు జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని పులివెందుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం తీవ్రంగా ఖండిస్తోందనితెలిపారు.ఈ సందర్భంగా జగన్ క్యాప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూపరీక్ష కోసం నెలల తరబడి కష్టపడి చదివిన విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తం చేస్తుంటే , వారిపై పోలీసు బలగాలు వ్యవహరించిన తీరు బాధాకరం. విద్యార్థినిలు అని కూడా చూడకుండా కొంతమంది పోలీస్ అధికారులు పాశవికంగా ప్రవర్తించడం దారుణమని,నీట్ పేపర్ లీక్ ఘటనపై పారదర్శకంగా, వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలి.అలాగే శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ,విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతమైన అంశం. కావున ప్రభుత్వం విద్యార్థుల గొంతును అణచివేయకుండా, వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని పులివెందుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమం లో విద్యార్థి విభాగం నియోజక వర్గ అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి ( నాని) , మహీధర్,అంకాల్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శాఖంబరీ దేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చిన శ్రీ కరుమారియమ్మ తల్లి.

తిరుపతి కదిలించే వార్త 24 జూలైతిరుపతి తిలక్ రోడ్డులోని శ్రీ కరుమారియమ్మ దేవాలయంలో జరుగుతున్న ఆడి నెల మహోత్సవాలు రెండవ శుక్రవారం ఆధ్యాత్మిక శోభతో, భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం వివిధ రకాల కూరగాయలతో శ్రీ కరుమారియమ్మను శాఖాంబరి దేవిగా అలంకరించగా, అమ్మవారు భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. అన్నపూర్ణ స్వరూపిణి, సకల జీవరాశులకు ఆహారాన్ని ప్రసాదించే తల్లిగా ఆరాధించబడే శాఖాంబరి దేవి అలంకరణను దర్శించేందుకు వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహాన్ని కోరుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పొంగలి సమర్పించి, నైవేద్యాలు అర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రతి ఏడాది ఆడి నెలలో 30 రోజుల పాటు నిర్వహించే ఈ మహోత్సవాలు భక్తుల్లో విశేష ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి. నగర ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని ప్రార్థిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, అర్చకులు వేలాయుధం,రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ కార్యదర్శి కేవిన్ రాజ సభ్యులు పెరియార్ స్వామి రామ్ కుమార్, పొన్నాల జేజిరెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పోలే జనార్దన్ రెడ్డి, హరి కుమారి, ఆలయ కమిటీ సభ్యులు



బాలాజీ, మునిరాజా, వెంకట ముని, దేనా, గుణశేఖర్, మాధవ, వెంకటేశ్వర్లు ఆనంద, సుబ్రహ్మణ్యం, బాబు, రేవతి, ఉషారాణి, అల్లిరాణి, గాలం కాంచనమ్మ, కుమారి, గీతమ్మ, ప్రియాంక, ద్రాక్షాయని, ప్రతిభ, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 70 మంది దివ్యాంగులకు మోటరైజ్డ్ త్రీ వీలర్ స్కూటీల పంపిణీ

**- స్వయం ఉపాధి, స్వావలంబనకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది**

**- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**- అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు**

**- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి**




తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 24 జూలై


తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగుల ఆర్థిక స్వావలంబన, సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలకు 70 మూడు చక్రాల వాహనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు, తిరుపతి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, ఏపీ స్టేట్ డిసేబుల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నారాయణ స్వామి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదా శివం, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి వినోద్, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన 70 మంది అర్హులైన దివ్యాంగ లబ్ధిదారులకు మోటరైజ్డ్ త్రీ వీలర్ స్కూటీలను పంపిణీ చేశామన్నారు. చదువుకున్న వారు, ఉద్యోగులు, స్వయం ఉపాధి చేపట్టాలనుకునే వారికి మెరిట్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అవసరమైన ఇతర అర్హులను గుర్తించి తదుపరి విడతలో కూడా వాహనాలు అందజేస్తామని వెల్లడించారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దివ్యాంగులకు రూ.6,000 సామాజిక భద్రతా పింఛన్, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పింఛన్, దయాలసిస్ రోగులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. దివ్యాంగులు కూడా ఇతరుల మాదిరిగానే విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోందన్నారు. ఉద్యోగ నియామకాలలో దివ్యాంగుల రిజర్వేషన్లను నిబంధనల ప్రకారం అమలు చేస్తున్నామని, అలింకో (ALIMCO) ద్వారా నిర్వహించిన అంచనా శిబిరాల అనంతరం అవసరమైన సహాయక పరికరాలను త్వరలో అందజేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి మాట్లాడుతూ దివ్యాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగుల భాగస్వామ్యానికి ప్రోత్సాహం, విద్య, ఉపాధి, గృహ వసతి, స్వయం ఉపాధి రుణాలు, సహాయక పరికరాల పంపిణీ వంటి చర్యలు దివ్యాంగుల అభ్యున్నతికి దోహదపడతాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దివ్యాంగుల సంక్షేమం, ఉపాధి, భద్రత, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగుల భాగస్వామ్యానికి ప్రోత్సాహం, బాపట్లలోని వికలాంగుల కళాశాలను డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చేయడం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, స్వయం ఉపాధి రుణాలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టచ్ ఫోన్లు, అవసరమైన సహాయక పరికరాల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలతో దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన త్రీ వీలర్ స్కూటీలతో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఇతరులపై ఆధారపడకుండా జీవనోపాధి పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తమ సమస్యలను గుర్తించి ఈ సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, దివ్యాంగ సంక్షేమ శాఖ అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మరింత భక్తి భావాన్ని పెంచేలా ఎస్వీబీసీ ప్రసారాలు

**- సృజనాత్మకత, నాణ్యతతో భక్తులను ఆకట్టుకునే కార్యక్రమాలు రూపొందించాలి టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్ర**

తిరుమల కదిలించే వార్త 24 జూలై

తిరుపతిలో భక్తి ఛానల్‌ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో మరింత భక్తి భావాన్ని పెంపొందించేలా ఎస్వీ వేంకటేశ్వర భక్తి ఛానల్ కార్యక్రమాలను సృజనాత్మకంగా, నాణ్యంగా రూపొందించాలని టిటిడి ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం టిటిడి జేఈవో డా. ఎ. శరత్ తో కలిసి ఎస్వీబీసీ రోజువారీ ప్రసారాలు, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనపై ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమల క్షేత్రంలోని స్థూపాలు, మండపాలు, ప్రాకారాలు, తీర్థాలు, ఉపాలయాలు, శ్రీవారి ప్రసాదాల విశిష్టత తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. తిరుమల ఆధ్యాత్మిక వైభవం, శ్రీవారి మహిమను ప్రతి భక్తుడి హృదయానికి చేరేలా ఆకర్షణీయమైన కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఎస్వీబీసీని వీక్షిస్తున్నారని, ప్రతి కార్యక్రమం భక్తులను చివరి వరకు ఆసక్తిగా చూసేలా ఉండాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తి, భావం, సరళత కలగలిపిన కార్యక్రమాలతో రోజురోజుకు ప్రేక్షకాదరణ పెరిగేలా కొత్త ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ప్రసారమవుతున్న కార్యక్రమాలను సమీక్షించి, భక్తుల అభిరుచికి అనుగుణంగా మరిన్ని వినూత్నమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు ఎస్వీబీసీ సీఈవో, టిటిడి జేఈవో డా. ఎ. శరత్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రసారమవుతున్న కార్యక్రమాల వివరాలను ఈవోకు వివరిం చారు. హెచ్‌డీపీపీ సహకారంతో ప్రారంభించిన “మహాలక్ష్మీ దీపపూజ” కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, దీనిని గ్రామీణ స్థాయి వరకు విస్తరించనున్నట్లు తెలిపారు. రానున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేశంలోని ప్రముఖ కళాకారులతో ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక



ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా నమూనా ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. సమీక్షకు ముందు ఆధ్యాత్మిక విశేషాల విభాగం, ఎడిట్ విభాగం, పలు స్టూడియో విభాగాలను పరిశీలించి ఈవో పలు సూచనలు చేశారు. విద్యుత్, ఎయిర్ కండిషనర్లను అవసరమైన మేరకే వినియోగించాలని సూచిం చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ సీపీవో శ్రీ ఏ.సి. శ్రీ, ఎస్ఈ మనోహరం, అకౌంట్స్ ఆఫీసర్ విశ్వనాథ రాయల్తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సాధన కమిటీ ప్రత్యేక వినతి

**......కమలాపురం రైలు నిలుపుదల కోసం**

కమలాపురం కదిలించే వార్త జూలై 24: పెద్దచెప్పలి ఎల్లమ్మ ఆలయం వద్ద నుంచి 11వ సారి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి భక్తులను కమలాపురం క్రాస్ రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు కలిసి ప్రత్యేక వినతిపత్రాన్ని అందజేశారు. కమలాపురం, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, పెద్దచెప్పలి, కడప తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. వినతిపత్రంలో కరోనా మహమ్మారి సమయంలో కమలాపురం రైల్వే స్టేషన్ లో నిలిపివేయబడిన అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలను పునరుద్ధరించాలని, ఈ ప్రజా ఆకాంక్ష నెరవేరేలా శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ప్రత్యేకంగా ప్రార్థించాలని భక్తులను కోరారు. విద్యార్థులు, ఉ ద్యోగులు, రైతులు, వ్యాపారులు, వృద్ధులు, రోగులు, అలాగే తిరుమలకు వెళ్లే వేలాది మంది భక్తుల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులలో సత్సంకల్పాన్ని కలిగించి కమలాపురం రైల్వే స్టేషను న్యాయం జరిగేలా శ్రీ వేంకటేశ్వర స్వామివారు అనుగ్రహించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, “కరోనా కారణంగా నిలిపివేసిన ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలును కమలాపురం రైల్వే స్టేషన్లో తిరిగి నిలిపేలా శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య కృప ప్రసాదించాలని” భక్తిపూర్వకంగా ప్రార్థించారు. పాదయాత్ర నిర్వాహకులు శీలం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు చేసిన వినతిని శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో తప్పకుండా ప్రార్థిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు పాల్గొని, కమలాపురం ప్రజల చిరకాల కోరిక నెరవేరాలని ఆకాంక్షించారు.



# మెగా పేరెంట్--టీచర్స్ సమావేశాలతో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి బలమైన పునాది

**- విద్యార్థి ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం**

**- మెగా పీటీఎం ద్వారా విద్యా నాణ్యత మరింత మెరుగవుతుందిజిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**- పిల్లలపై ఒత్తిడి కాకుండా ప్రోత్సాహమే వారి విజయానికి మార్గం: తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు**

**- విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి కలలను సాకారం చేసే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలి క్లీన్ అండ్ గ్రీన్ బ్యుటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 జూలై

తిరుపతిలో రూరల్ విద్యార్థి ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రామాల నిర్వహణ ద్వారా విద్యా నాణ్యత మరింత మెరుగవుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మునిసిపల్ హైస్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, క్లీన్ అండ్ గ్రీన్ బ్యుటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తిరుపతి ఇంచార్జి మునిసిపల్ కమిషనర్ శారదా దేవి, డి.ఈ.ఓ. కె.వి.ఎన్ కుమార్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థి ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రామాల నిర్వహణ ద్వారా విద్యా నాణ్యత మరింత మెరుగవుతుందని తద్వారా విద్యార్థులు సమగ్రాభివృద్ధికి బలమైన పునాది అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో సమగ్ర సంస్కరణలు చేపట్టి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేసి, వ్యక్తిగతంగా పురోగతి సాధించేలా గాజూగ్రా యాప్ ద్వారా పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ తో పాటు ప్రతి విద్యార్థి బలాలు, మెరుగుపరచాల్సిన అంశాలను గుర్తించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పని చేయాల్సిన అవసరాన్ని వివరించారు. మెగా పేరెంట్--టీచర్ సమావేశాల ద్వారా తల్లిదండ్రులను విద్యార్థుల విద్యా ప్రయాణంలో భాగస్వాములుగా చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,550 పాఠశాలల్లో సుమారు 1.52 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి సమావేశంలో ఒక కొత్త అంశాన్ని ప్రవేశపెడుతున్నామని, ఈసారి డోనర్ యాప్ ద్వారా పూర్వ విద్యార్థులు, దాతలు పారదర్శకంగా పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు “మన బడి -- మన భవిష్యత్తు” కార్యక్రమం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాలు, అదనపు తరగతి గదులు తదితర అవసరాలను దశలవారీగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లోనే ఎదగాలని, తల్లిదండ్రులు వారి అభిరుచులను గౌరవించి ప్రోత్సహించాలని ఇతరులతో పోల్చకుండా పిల్లల ప్రతిభను గుర్తించి సరైన మార్గనిర్దేశం చేస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వంటి మహనీయుల జీవితాలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ప్రతి విద్యార్థి పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారుదాతలు, పూర్వ విద్యార్థులు పారదర్శకంగా పాఠశాలల అభివృద్ధికి విరాళాలు అందించేందుకు డోనార్ యాప్ విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని రాగా డోనార్ యాప్ ద్వారా తన నెల జీతం లో అర్థ జీతం స్కూల్ నందు మౌలిక వసతుల అభివృద్ధి కొరకు జిల్లా కలెక్టర్ విరాళం అందించారు. తిరుపతి ఎం.ఎల్.ఎల్ రూ.50 వేలు, క్లీన్ అండ్ గ్రీన్ బ్యుటిఫికేషన్ చైర్మన్ రూ. 50 వేలు, డి.ఈ.ఓ. విద్యా శాఖ తరపున రూ. 20 వేలు విరాళాలను స్కూల్ నందు మౌలిక వసతులు అందజేశారు. వీరందరికీ జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ మరింత మంది ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు ఈ డోనార్ యాప్ ద్వారా విరాళాలను అందిచుటకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లలపై ఒత్తిడి కాకుండా వారికి ప్రోత్సాహం అందించడం ద్వారా వారి విజయానికి తల్లిదండ్రులు సహకారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్న మెగా పేరెంట్--టీచర్ సమావేశాలు విద్యార్థుల విద్య, క్రమశిక్షణ, హాజరు, పురోగతిపై తల్లిదండ్రులు--ఉపాధ్యాయులు కలిసి సమీక్షించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే నేడు కలెక్టర్లు, వైద్యులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులుగా ఎదిగారని పేర్కొంటూ విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, మెగా పేరెంట్--టీచర్ సమావేశాలను విజయవంతం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా రూ.50 వేలు అందించడం జరిగిందని అలాగే మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ...విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి కలలను సాకారం చేసే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని సూచించారు. మెగా పేరెంట్--టీచర్ సమావేశం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యాభివృద్ధిపై చర్చించుకునే ఒక గొప్ప వేదిక అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యా ప్రమాణాల పెంపుకు దోహదపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు, క్రీడా మైదానాలు, ప్రయోగశాలలు, సహపాఠ్య కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తాను ఈ పాఠశాల పూర్వ విద్యార్థినినని పేర్కొంటూ, ఈ పాఠశాల నుంచి ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యా శాఖాదికారి మాట్లాడుతూ... మెగా పేరెంట్--టీచర్స్ సమావేశాలు విద్యార్థుల అభ్యాస స్థాయిని తల్లిదండ్రులకు నేరుగా తెలియజేసే ఉత్తమ వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు వివరించి, ఏ సబ్జెక్టులో మెరుగుదల అవసరమో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సూచనలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న లీప్ యాప్,రీమిడియల్ బోధన, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. పిల్లలపై ఒత్తిడి చేయకుండా వారి ప్రతిభ, ఆసక్తులకు అనుగుణంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు విద్యార్థుల విద్యా పురోగతిపై చర్చించారు. విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. సమావేశం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 11వ సారి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి పాదయాత్ర

**......అభినందించిన జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఖాదర్ బాషా**



కమలాపురం కదిలించే వార్త జూలై 24

11వ సారి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి పాదయాత్ర చేస్తున్న పెద్ద చెప్పలి భక్తులందరికీ జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఖాదర్ బాషా శాలువతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఈ తిరుమల పాదయాత్ర ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భక్తి, నమ్మకం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి పాదయాత్ర ఒక గొప్ప ప్రతీక. ప్రతి అడుగులోనూ గోవింద నామస్మరణతో సాగుతున్న ఈ యాత్ర, వ్యక్తిగత ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాదు... సమాజానికి సనాతన సంప్రదాయాల పట్ల ఉన్న అంకితభావాన్ని చాటిచెప్పే పవిత్ర ప్రయాణం అని అన్నారు 11వ సారి ఈ మహోన్నత పాదయాత్రను నిరంతరంగా కొనసాగిస్తున్న ప్రతి యాత్రికుడి సంకల్పానికి ప్రత్యేక అభినందనలు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనంత కృపాకటాక్షాలు మీ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, మీరు కోరుకున్న ప్రతి సంకల్పం నెరవేరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అని జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అన్నారు

## లేటపల్లి గ్రామంలో రైతు శిక్షణా కార్యక్రమం


### .....సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి




కమలాపురం కదిలించే వార్త జూలై 24

కమలాపురం మండలం లేటపల్లి గ్రామంలో రైతు శిక్షణా కార్యక్రమం రెండవ రోజు నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులను మరియు వేరుశనగ వరి మినుము పంటలలో ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ చర్యలు, ఎల్నీనో ప్రభావాన్ని ఎదుర్కొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలని జీవన ఎరువులు నేలలోని సూక్ష్మ జీవులను పెంపొందించి సేంద్రీయ కర్బనాన్ని పెంచి భూమి ని సారవంతంగా చేస్తుందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా, పప్పు ధాన్యాలు, ఆరుతడి పంటలను తక్కువ నీటితో సాగు చేసే పంటలను పండించాలని తెలిపారు. రైతు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీడ్ పల్లెటైజేషన్, ఘనజీవామృతం మరియు ద్రవజీవామృతం వాటి తయారీని డెమో ద్వారా రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు షర్మిల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోనియా, గంగావతి మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎస్. వెంకటాపురం చెన్నేపల్లి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్



కడప జూలై 24 కదిలించే వార్త

అట్లూరు మండలం ఎస్. వెంకటాపురంలోని చెన్నేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. టీడీపీ యువ నాయకుడు, ఎన్నారై పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అట్లూరు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) విలియం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ లను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో సన్మానించి అభినందించారు. గతంలో పాఠశాల సమస్యల పరిష్కారంలో ఎంఈఓలు ఖాదరవల్లి, విలియస్ లు చేసిన సేవలను గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ విలియం మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల ఫోరం కడప జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పాఠశాల చైర్మన్ సుష్మ కుమారి, కోటపాటి నరసింహులు, ఉపాధ్యాయుడు రామాంజనేయరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే డిస్మిస్ చేయాలి.




కడప జూలై 24 కదిలించే వార్త

నీట్ పేపర్ లీకేజ్ వ్యతిరేకంగా విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర వేలాదిమంది విద్యార్థులు ధర్నా చేస్తుంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే బిజెపి ప్రభుత్వం విస్మిస్ చేయాలని కడప జిల్లా జేఏసీ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లె ఓబుళపతి ఆధ్వర్యంలో శుక్రవారం కడప ఆర్టీసీ బస్టాండు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ వ్యతిరేకంగా విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంథర్ దగ్గర వేలాదిమంది విద్యార్థులు ధర్నాలు చేస్తుంటే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే బిజెపి ప్రభుత్వం డిస్మిస్ చేయాలి చేసిన పార్లమెంట్ మార్చ్ లో బిజెపిలోని ఆర్ఎస్ఎస్ గుండాలు చేసిన దాడిల్లో ఎంతోమంది విద్యార్థులు మరణించారు. ఆర్ఎస్ఎస్ వారు విద్యార్థులపై అతి దారుణంగా కట్టెలతో కొట్టడము చాలా బాధాకరమైన విషయం అదే విధంగా మహిళా విద్యార్థులపై బూట్ కాళ్లతో తొక్కి రక్తం చిందే వరకు కొట్టడం చాలా బాధాకరమైన విషయమన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీపై ఈ ఆర్ ఎస్ గుండాలపై మండిపడ్డారు. ఈ జెఎసి జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు జిల్లా ఉపాధ్యక్షులు ఎదురు బాబు జిల్లా ప్రచార కార్యదర్శి .బాలు జిల్లా కార్యదర్శులు నరసింహులు,ఆంజనేయులు, జిల్లా జాయింట్ సెక్రెటరీ రమణ, మద్దూరు సుబ్బరాయుడు, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0" కార్యక్రమం

### - టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి




కడప జూలై 24 కదిలించే వార్త కడప నగరంలోని జయనగర్ కాలనీ ఓల్డ్ చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు ఉన్న జెడ్ పి హెచ్ పాఠశాలలో నిర్వహించిన "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0" కార్యక్రమంలో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస రెడ్డి కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. చదువుకునే ప్రతి విద్యార్థికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం ద్వారా రెండో ఏడాది కూడా అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం జమ చేస్తూ, చదువుకు పేదరికం అడ్డంకి కాకూడదనే ఆశయంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విద్యార్థుల తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కారణంగా మరణించిన 21 మంది ఆత్మహత్యలకు కారణమైన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలి.

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఏవో కి వినతిపత్రం సమర్పించిన**

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ విప్లవ యువజన సంఘం (ఆర్ వైఏ) నాయకులు.**




కడప జూలై 24 కదిలించే వార్త

తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ న్యాయం కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పోరాడుతున్న విద్యార్థులు యువతపై పోలీసులతో అమానుషంగా దాడి చేయించడం బిజెపి ప్రభుత్వ పిరికిపంద చర్య అని, నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కారణంగా మనస్థాపం చెంది 20 మంది బలవన్మరణానికి మరియు తొక్కిసలాటలో ఒక విద్యార్థిని మరణాలకు కారకులైన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లను తక్షణమే మంత్రి పదవుల నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బద్వేల్ ఆర్డిఓ కార్యాలయం పరిపాలన అధికారి (ఎ ఓ) కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రివల్యూషనరీ యూత్ అసోసియేషన్ (ఆర్ వైఎ ) రాష్ట్ర కో కన్వీనర్ ఎస్ చంద్రశేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె జకరయ్యలు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం గత పది యేండ్లలో విద్యావ్యవస్థను లోప భూష్టంగా మార్చిందని, 200 కు పైగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చిందని వీటి కారణంగా గత పది ఏళ్లలో 152 పేపర్లు లీక్ అయ్యాయని దీనికంతటికి కేంద్ర మంత్రుల లోపాయకారి ఒప్పందాలే కారణమని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇంత పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతుంటే తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా మీ లోపాలను, మీ ప్రభుత్వ చేతకానితనాన్ని ప్రశ్నించిన విద్యార్థుల యువత బట్టలు చింపడం, రక్తాలు చిందేలా దాడి చేయించడం చూస్తుంటే మీ ప్రభుత్వం ఎవరు పక్షాన పని చేస్తుందో అర్థమవుతున్నదని దుయ్యబట్టారు. తక్షణమే నీట్ పేపర్ లీకేజీకి 21 మంది విద్యార్థులు మరణాలకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను, విద్యార్థులపై దాడికి కారణమైన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్షాలను తక్షణమే మంత్రి పదవులు నుంచి భర్త రఫ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి అసలు కారణాలపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర మంత్రులు విద్యార్థి నాయకులతో చర్చలు జరిపి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని లేని పక్షంలో మరో స్వాతంత్ర ఉద్యమం లాంటిది ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కమిటీ సభ్యులు రామరాజు, కే బాబు, విజయరావు, జయరామరాజు, గంట మహబూబ్ బాషా, చంద్రపాల్, శాంసన్ విప్లవ యువజన సంఘం నాయకులు రమణ, ఓబులేసు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి!

**- జిల్లా వ్యాప్తంగా బంద్ విజయవంతం**

**- ఏఐబిఎస్యు జగన్ రాథోడ్**




కడప జులై 24 కదిలించే వార్త

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థపై జరిగిన అతిపెద్ద దాడి అని ఏఐడీఎస్యు రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ లో భాగంగా కడపలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీ లో బంద్ లో భాగంగా ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగం, యువత భవిష్యత్తును అధికారుల నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ వైఫల్యం బలితీసుకుంది అన్నారు . ఇంతటి ఘోరమైన వైఫల్యం జరిగినా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా తప్పించుకోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు, ప్రశ్నపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రభుత్వాలకు విద్యార్థులు తగిన బుద్ధి చెబుతారు అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలేకుంటే ఇంకా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.

# నీట్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.

**- మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు 2 కోట్లు నష్టపరిహారం ఇవ్వాలి..**

**- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ డిమాండ్.**




కడప జూలై 24 కదిలించే వార్త

నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న బంద్ లో భాగంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత రిమ్స్ లోని హోమియోపతి హాస్పిటల్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. పేపర్ లీక్ తట్టుకోలేక దేశవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 28 మంది విద్యార్థుల కుటుంబాలకు 2 కోట్ల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. ప్రధాని మోడీ చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించాలి. భవిష్యత్తులో జాతీయస్థాయి పరీక్షలు ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలి. ఢిల్లీలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ను ఖండిస్తున్నాం. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన గత 12 సంవత్సరాలలో 89 సార్లు జాతీయస్థాయి పరీక్షలు జరిగితే, 40 సార్లు పేపర్ లీక్ జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు ఆర్ఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్, నగర కార్యదర్శి రాఘవ, వంశీ, జస్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**

**-- పి ఎస్ ఎఫ్, ఏ ఎస్ వై ఎఫ్, ఎన్ ఎన్ ఎస్ ఎఫ్**




కడప జూలై 24: కదిలించే వార్త

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ (నీట్) ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు నిరసనగా నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కడప జిల్లాలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి సమైక్య (పి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబయ్య, ఎన్ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కావడం విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంచిన విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరు అక్రమ మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను లీక్ చేసి వారి భవిష్యత్తుతో చెలగాటమాడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో నిర్వహించిన బంద్‌కు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, ప్రజలకు ప్రగతిశీల విద్యార్థి సమైక్య తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,ఏ ఎస్ వై ఎఫ్ జిల్లా నాయకులు అఫ్రీద్ . సునీల్. రాజేష్, నవీన్ కుమార్, సిద్దు పాటు వివిధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు

**- కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో విశేష సంస్కరణలు..**

**- మెగా పిటిఎం నిర్వహణ చారిత్రాత్మకం..**

**- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐ డి సి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**

అనంతపురం, కదిలించే వార్త, జులై 24 :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో విశేష సంస్కరణలను అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నల్లమడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు దీటుగా నిర్వహిస్తోందన్నారు. రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంతో పాటు ఉచితంగా పుస్తకాలు బ్యాగులు బూట్లు అందించడంతోపాటు ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం చారిత్రాత్మకమని పత్తి చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో డీఈఓ కిష్టప్ప, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్, నల్లమడ మండల అధ్యక్షులు మహేష్, పుట్టపర్తి ఐటీ వింగ్ అధ్యక్షుడు విష్ణువర్ధన్, విద్యాశాఖ అధికారులు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710